# DD9 వార్త

తెలుగు దినపత్రిక

ఆదివారం, అక్టోబర్ 19 2025


## విద్యా సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉప కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట

- సదుపాయాల మెరుగుదలకు తక్షణ చర్యలు
- విద్యార్థుల వినతులకు సత్వర పరిష్కారం

7 లో





CERTIFICATE OF RECOGNITION

This Certificate of Recognition is proudly presented to

ITDA BHADRACHALAM, TELANGANA

in recognition of Outstanding Performance and Exemplary Contribution as the Best Performing ITDA under the initiatives of Adi Karmayogi Abhiyan.

The dedication and commitment displayed towards advancing Tribal Welfare, Empowerment, and Inclusive Development are deeply appreciated.

17th October, 2025
NEW DELHI

VIBHU NAYAR
Secretary
Ministry of Tribal Affairs, Government of India

## భద్రాచలం ఐటీడీఏకు రాష్ట్రపతి నుంచి 'బెస్ట్ అవార్డు'

- మారుమూల గ్రామాల అభివృద్ధికి 'ఆది కర్మయోగి' కార్యక్రమం
- 'ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ అభియాన్'లో గుర్తింపు

6 లో



## పెద్ద సారు ఏం చెప్పినా

# చెయ్యాల్సిందే

### మధ్యాహ్న భోజనం విద్యార్థులకా ? ఉపాధ్యాయులకా ?

5 లో

మంగపేట అక్టోబర్ 18(డిడి9వార్త)

- తిమ్మంపేట జడ్పీ హై స్కూల్ లో బంద్ సమయంలో
- విద్యార్థులు లేకున్నా మధ్యాహ్నం భోజనం
- మెనులో లేకున్నా గుడ్లతో భోజనం వండించిన ప్రధానోపాధ్యాయుడు

మంగపేట మండలం తిమ్మంపేట జడ్పి హై స్కూల్ లో మధ్యాహ్న భోజనం విద్యార్థులకా ? ఉపాధ్యాయులకా ? అనే విషయం పలు అనుమానాలకు తావిస్తుంది. శనివారం మంగపేట మండలం తిమ్మంపేట జడ్పి హై స్కూల్ బిసి బంద్ నేపథ్యంలో పిల్లలను ఉదయం వివిధ సంఘాల నాయకులు ఉదయం 9:30కు వచ్చి బంద్ చేపించారు. దీనితో ఉదయం విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోయారు.ప్రధానోపాధ్యాయుడు మాత్రం పదిన్నర, 11 గంటల మధ్య సమయంలో మధ్యాహ్నం భోజనం వండించారు. మెనులో లేకున్నా కోడిగుడ్లతో భోజనం వండమని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు హుకుం జారిచేసారు. దీనితో వారు చేసేది ఏమి లేక పెద్ద సారు చెప్పారు మేము వంట చేసాం అని నిర్వాహకులు తెలిపారు

## నిబంధనలు అతిక్రమిస్తే షాపులు సీజ్

- భద్రాచలం ఫైర్ ఆఫీసర్ జీ. శ్రీనివాస్ హెచ్చరిక
- దీపావళి వేళ కఠిన నిబంధనలు
- అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే సంప్రదించండి 8712 699 292
- భద్రాచలం ప్రాంతంలో 15 బాణాసంచా షాపులకు అనుమతి.



9 లో

## కబ్జాలను అరికట్టండి!!

- కబ్జాదారుల భరతం పట్టండి
- పద్మావతి కాలనీవాసుల డిమాండ్సం
- బంధిత అంశంపై మున్సిపల్ కమిషనరుకు ఫిర్యాదు

8 లో



## వైభవంగా స్వామి వారికి నిత్య కల్యాణం

- రామాలయంలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు
- భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన, నిత్యకల్యాణం
- స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు

2 లో





# గర్జించిన "బీసీ"స్తంభించిన జనజీవనం

- .మేమెంతో మాకంత నినాదంతో ముందుకు వెళ్లిన బీసీ సంఘాలు.
- విజయవంతంగా బీసీ బంద్, సంపూర్ణంగా సహకరించిన వ్యాపార, విద్య ,వాణిజ్య సంస్థలు.
- 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు బీసీ ఉద్యమాలు కొనసాగుతాయి.

**అక్టోబర్ 18. డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

వెంకటాపురం మండల కేంద్రంలో 42 శాతం రిజర్వేషన్లపై పోరాడుతూ బీసీ సంఘాలు తలపెట్టిన బంద్ విజయవంతం అయింది. ముందుగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వెంకటాపురం మండల కేంద్రంలో గల శివాలయం దగ్గర నుండి కనకదుర్గమ్మ గుడి వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ,నిరసనలు తెలియజేస్తూ ర్యాలీ కొనసాగింది. జాతీయ బిసి నాయకులు ఆర్ కృష్ణయ్య గారి ,తీన్మార్ మల్లన్న గారి పిలుపుమేరకు వెంకటాపురం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిరసనలు తెలియజేయడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో గల అంబేద్కర్ కూడలిలో జాతీయ రహదారిపై బైఠాయించి సుమారు మూడు గంటల పాటు తమ నిరసనను తెలియజేశారు. 52 శాతం ఉన్నటువంటి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేకపోతున్న ప్రభుత్వ పాలకులకు మా హక్కులు మాకు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తూ ,రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీ తీర్మానం చేసినప్పటికీ, కొంతమంది నాయకులు కోర్టుకు వెళ్లడం వలన హైకోర్టు యొక్క రిజర్వేషన్లు కొట్టివేయడం జరిగిందని దానిని దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టుకు వెళ్ళినప్పటికీ సుప్రీంకోర్టు కూడా కొట్టివేసి పాత పద్ధతిలోనే ఎలక్షన్ వెళ్ళమని జీవో ఇవ్వడం, బీసీ సంఘాలకు ఎంతో తీరని అన్యాయం జరిగిందని సంఘాలు ఆరోపించాయి. మేము ఎవరి హక్కులను అడగడం లేదని ,మాకు న్యాయంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నామని, లేనియెడల దశలవారి ఉద్యమాలు ఉధృతం చేసి మరోసారి తెలంగాణ ఉద్యమం ఎలా జరిగిందో అంతకన్నా 10 రెట్లు ఎక్కువ ఉద్యమాలు చేయడానికి బీసీ సంఘాలు వెనకాడబోవు అని తెలియజేశారు. ఈ బందులో వాడబలిజ ,కాపు, పెరిక, బీసీ సంఘ నాయకులు బి.ఆర్.ఎస్,కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, అఖిలపక్ష నాయకులు పాల్గొనడం జరిగింది. బీసీ సంఘాల తలపెట్టిన బంధుని దృష్టిలో పెట్టుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొప్పుల తిరుపతిరావు, సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

**తెరపైకి మరో వాదన..**

**తెలంగాణ బంద్... ఇది ఎవరిపై పోరాటం..?**

తెలంగాణ రాష్ట్ర బంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతోంది? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది 42% రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు బంద్ చేస్తున్నాయి. దానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు కలిశాయి రాష్ట్ర అధికార పార్టీ కాంగ్రెస్, కేంద్ర అధికార పార్టీ బిజెపి కూడా మద్దతు పలికాయి, కేంద్ర రాష్ట్ర అధికార ప్రభుత్వాలు 42% రిజర్వేషన్లపై మద్దతు పలికినప్పుడు... మరి ఈ బంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతుందని..? ఎవరిపై ఈ పోరాటం అని..? వాదనలు వినబడుతున్నాయి.








# కేసు నమోదు

- **ఎస్సై టివిఆర్ సూరి**


**మంగపేట అక్టోబర్ 18 (డిడి9వార్త)**

మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన తాటిపల్లి రాజేందర్ అనే వ్యక్తి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా చిలకలూరిపేటలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి తక్కువ ధరకు దీపావళి బాంబులు కొనుగోలు చేసి జనావాసాల మధ్య గల తన ఇంటిలో అక్రమంగా నిలువ చేసినందుకు గాను తేదీ 17. 10.2025 రోజున సాయంత్రం రైడ్ చేసి సుమారు 1,89,265 / రూపాయల విలువ గల దీపావళి బాంబులను స్వాధీనం చేసుకొని సదరు తాటిపల్లి రాజేందర్ మీద కేసు నమోదు చేయడమైనది. మంగపేట మండలంలో ఎవరైనా అనుమతి లేకుండా దీపావళి బాంబులు అమ్మిన లేదా అక్రమంగా నిలువ ఉంచుకున్న వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును దీపావళి బాంబులు అమ్మే వర్తకులు తప్పనిసరిగా అగ్నిమాపక, గ్రామపంచాయతీ మరియు పోలీసు వారి అనుమతి తీసుకొని షాపుల వద్ద తగిన భద్రత ఏర్పాట్లు చేసుకొని షాపులు ఏర్పాటు చేసుకోగలరు అని మంగపేట ఎస్సై టీవీ ఆర్ సూరి తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వేలో భాగస్వాములు కావాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**మంగపేట అక్టోబర్ 18 (డిడి9వార్త)**






తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీన సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ వరకు కొనసాగే విజన్2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, QR కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు. ఈ సర్వేలో పాల్గొనేందుకు http// www.telangana.gov.in/ telanganarising/ అనే లింక్ ద్వారా పాల్గొనాలని సూచించారు.

# స్వామి వారికి నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

- రామాలయంలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు
- భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన, నిత్యకల్యాణం
- స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు

**భద్రాచలం, అక్టోబరు 18 డిడి 9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి శనివారంను పురస్కరించుకొని అంతరాలయంలో ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసార్చన సేవ నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను నిర్వహించారు. అలాగే స్వామి వారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సమయంలో ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.





## సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత యువతదే

- **డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు**

**భూపాలపల్లి అక్టోబర్ 18 (డిడి 9 వార్త)**

అత్యంత ప్రాచీనమైన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపై ఉంటుందని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు తెలిపారు. భారత అడవుల, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రీన్ కార్ప్స్ వారి సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నాడు ఏర్పాటుచేసిన క్యాంపస్ ఎకో బజార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నేటి అనిశ్చిత వాతావరణం దృష్ట్యా పర్యావరణ రహిత, భారత సాంప్రదాయ ఉత్పత్తులతో దీపావళి పండుగను సమాజ హితం దృష్టిలో ఉంచుకొని నిర్వహించుకోవాలని సూచించారు. ప్రకృతి హితమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని సూచించారు. అంతకుముందు కళాశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించారు. హస్తకళలు, చేతివృత్తులు, పేపర్ బ్యాగ్స్, గాజులు, మట్టి దీప ప్రమిదలు, తృణధాన్యాలతో చేసిన పిండి వంటకాలు, జావా, చెత్తను వేరు చేయు విధానం, వివరించే స్టాల్స్ సందేశకులందరినీ ఆకట్టుకున్నాయని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రుక్షాన మహమ్మద్, చంద్రకళ, కవిత, కాత్య, కుమారస్వామి, ఆర్ శ్రీధర్, టీ శ్రీధర్, హైమావతి, రామచందర్, దేవేందర్, శ్రీనివాస్, వరలక్ష్మి, సమీరా, హనుము, శిరీష, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ప్రధానం చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై కేంద్ర వైఖరికి సీపీఎం నిరసనగా రాస్తారోకో

**మణుగూరు, అక్టోబర్ 18, డిడి 9 వార్త**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు, కేంద్ర వైఖరికి నిరసనగా సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, ఉప్పు తల నరసింహారావు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించవలసిన గవర్నర్ కేంద్రానికి అనుకూలంగా ఉంటున్నారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. బిజెపి బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటూ, బీసీ జేఏసీ బందులో పాల్గొనడం ఏమిటని ప్రశ్నించారు బిజెపి ద్వంద వైఖరి ప్రదర్శిస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల వెంకన్న, కార్యవర్గ సభ్యులు మాచారపు లక్ష్మణరావు, ములకల ఉత్తం, ఆర్ శ్రీను, నాయకులు బండారు సారిక, నైనారపు నాగేశ్వరరావు, శ్రీకాంత్, బూర సత్యనారాయణ, కోడెం అంజి, సోమిరెడ్డి, సురేష్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు రాజ్యాధికారం రావాలి

**మంగపేట అక్టోబర్ 18 (డిడి9వార్త)**

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం లో బీసీ రిజర్వేషన్ హై కోర్ట్ లో ఉన్న 42% రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనీ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు రాజుపేట నుండి కమలాపురం అంబెడ్కర్ సెంటర్ వరకు సుమారు రెండు వందల టువీలర్ బండ్లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది మంగపేట మండలంలో అన్ని షాపులు స్కూల్ లు సంపూర్ణ బంద్ చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వలు 42% రిజర్వేషన్ అమలు చేయకపోతే రాబోయే రోజులలో బీసీ జేఏసీ సంఘాలు తగిన గుణపాఠం చెప్తుతాం అని బీసీ జేఏసీ ప్రజా సంఘాలు మరియు ఎమ్మార్పియస్ మాల మహానాడు నేతకాని కుల సంఘాలు బీజేపీ, బిఆర్ఎస్ రాజకీయ పార్టీలు మద్దతుగా తెలుపడం జరిగింది ఎన్నో దశబ్దలుగా బీసీ రిజర్వేషన్ లేక ఇబ్బదులకు గురి అవుతున్నాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అమలు చేసి మమ్ములను రాజ్యాధికారం లోనికి తీసుకెళ్ళేవిదంగా బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇట్టి ర్యాలీ కార్యక్రమం లో అన్ని కులాల నాయకులు మరియు అన్ని పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది తదంతరం కమలాపురం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.







## అనుమతులు లేకుంటే చర్యలు తప్పవు

- **ఎస్పీ కిరణ్ ఖరే**

**భూపాలపల్లి అక్టోబర్ 18 (డిడి 9 వార్త)**

దీపావళి పండుగ నేపథ్యంలో ఏర్పాటు చేసే టపాసుల దుకాణాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే సూచించార శనివారం నాడు ఆయన జిల్లా కేంద్రంలోని టపాసుల విక్రయదారుల దుకాణ లను పర్యవేక్షించారు ఈ సందర్భంగా ప్రజలకు, విక్రయదారులకు ముఖ్య సూచనలు చేశారు

టపాసులు విక్రయించాలనుకునేవారు తెలంగాణ ఎక్స్ ప్లోజి వ్ యాక్ట్ 1884, ఎక్స్ ప్లో జివ్ రూల్స్ 2008 ప్రకారము సరైన లైసెన్స్ పొందడం తప్పనిసరి అన్నారు. లైసెన్స్ లేకుండా విక్రయించవద్దని, లైసెన్స్ లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

టపాసుల షాపులు జనం రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, ట్రాఫిక్ బిజీ ఏరియా, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల పక్కలో, పెట్రోల్ బంకుల సమీపంలో ఏర్పాటుచేయకూడదని, సురక్షిత, అనుమతించబడిన ప్రాంతాల్లోనే షాపులు ఏర్పాటు చేయాలని, తహసిల్దార్, ఫైర్ సర్వీస్, పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు షాపులు నిర్వహించాలని పేర్కొన్నారు.

లైసెన్స్ గడువు ముగిసిందైతే వెంటనే రీన్యువల్ తీసుకుని ఆ తర్వాతే విక్రయాలు కొనసాగించాలని సూచించారు.

భద్రతా ప్రమాణాలు పాటించకుండా టపాసులు విక్రయించినట్లు నిరూపితమైన సందర్భాల్లో కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు। పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి అని. భద్రతా నియమాలు పాటించి, ఈ దీపావళిని ఆనందంగా, ప్రమాద రహితంగా జరుపు కోవాలని, జిల్లా ప్రజలకు ఆయన ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రత్యేక తరగతులు సక్రమంగా నిర్వహించాలి

- **డీఈవో రాజేందర్**

**కాటారం అక్టోబర్ 18 (డిడి 9 వార్త )**

పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రభుత్వం విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక తరగతులను ఉపాధ్యాయులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రాజేందర్ సూచించారు. శనివారం నాడు ఆయన మండల విద్యాధికారి ప్రకాష్ తో కలిసి పలు పాఠశాలలను సందర్శించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలను సలహాలను చేశారు. పరిషత పద వ తరగతి స్పెషల్ క్లాస్సెస్ సక్రమంగా నిర్వహించవలసిందిగా కోరారు. ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల గణిత సామర్థ్యాలు పరీక్షించారు. వారి వెంట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బి అన్నపూర్ణ, డి సి ఈ బి సెక్రటరీ కిషన్ రెడ్డి ఉపాధ్యాయులు రాజేందర్ ,శ్యామ్, శ్రీధర్ సిఆర్పి సతీష్ ఉన్నారు



## భద్రాచలంలోని ఇండస్ట్రియల్ ఏరియలో

# అక్రమంగా నిల్వ చేసిన మట్టి, ఇసుక స్టాక్ పాయింట్

- రాత్రివేళల్లో.... దొంగచాటుగా రవాణా
- భద్రాచలంలో ఆక్రమంగా మట్టి, ఇసుక తోలకాలకు స్టాక్ పాయింట్
- లారీ లోడు ఇసుక రూ.25 వేలకు అమ్మకం
- సీతారామ ప్రాజెక్టు నుంచి ప్రభుత్వ మట్టిని భద్రాచలం తరలింపు?



**భద్రాచలం, అక్టోబరు 18 డిడి 9 వార్త**

ఇసుక, మట్టి అక్రమ తరలింపులను ఎన్ని విధాలుగా కట్టడి చేసినా అవి ఆగడం లేదు. భద్రాచలంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో అక్రమ మట్టి, ఇసుక తోలకాలకు ప్రత్యేక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసుకొని మరీ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. ఒక వైపు భద్రాచలం మీదుగా ప్రభుత్వ ఇసుక రవాణా జోరుగా సాగుతుండగానే అక్రమ ఇసుక, మట్టి తోలకాలు కొనసాగిస్తున్నారు కొందరు అరితేరిన వారు. వీరికి పరోక్షంగా కొందరు అధికారుల అండదండలు సైతం ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. బూర్గంపాడు మండలంలో కొందరు లారీ నిర్వాహకులు భద్రాచలంలో అక్రమ ఇసుక వ్యాపారం చేసే వారితో చేతులు కలిపి ఈ దందాకు తెరలేపారు. భద్రాచలంలోని ఇండస్ట్రియల్ ఏరియా శివారున ఉన్న ఖాళీ స్థలంలో ఆక్రమ, మట్టి ఇసుక తోలకాలకు స్టాక్పాయింట్ ఏర్పాటు చేసి రాకపోకలు సాగిస్తున్నారు. బూర్గంపాడు మండలంలోని సీతారామ ప్రాజెక్టుకు తోడిన మట్టిని అక్కడి రెవిన్యూ అధికారుల అనుమతి లేకుండానే యధేచ్చగా లారీల్లో భద్రాచలం తరలిస్తున్నారు. అలాగే బూర్గంపాడు మండలంలోని ఆక్రమ ఇసుక పాయింట్ల నుంచి ఇసుకను సైతం స్టాక్ పాయింట్కు తరలించి సిద్ధంగా ఉంచుతున్నారు. రాత్రి సమయాల్లో స్టాక్ పాయింట్ నుంచి ట్రాక్టర్కు రూ.5 వేలు చొప్పున వసూలు చేసి విక్రయిస్తున్నారు. లారీ ఇసుకకు రూ.25 వేలు సైతం వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇంత బహిరంగంగా ఇసుక, మట్టి తోలకాలు జరుగుతున్నా భద్రాచలం రెవిన్యూ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇకనైనా రెవిన్యూ అధికారులు స్పందించి అక్రమ స్టాక్ పాయింట్పై దాడి చేయడంతో పాటు అక్రమ ఇసుక, మట్టి తోలకాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పోచంపల్లి, డబల్ బెడ్ రూమ్ కాలనీ వెళ్లే దారి కి విద్యుత్ లైన్ లేక అవస్థలు పడుతున్న కాలనీవాసులు

**గోవిందరావు పేట అక్టోబర్ 18 ,( డి డి 9 వార్త) :**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో గల డబల్ బెడ్ రూమ్ కాలనీ, పోచంపల్లి మార్గాన విద్యుత్ లైన్ లేక కాలనీవాసులు పోచంపల్లి గద్ద వాసులు అనేక అవస్థలు పడుతున్నారు. చీకటి అయితే అటు వెళ్లాలన్నా భయపడుతున్నారు. కొద్ది నెలల క్రితం విద్యుత్ అధికారులు ఈ వచ్చి ఎస్టిమేషన్ వేసుకోవడం కూడా జరిగిందని అంటున్నారు. కానీ ఎస్టిమేషన్ వేసి ఇప్పటికీ ఐదు నెలలు దాటిన దానికి ఎటువంటి మోక్షం జరగలేదని కాలనీవాసులు తెలియజేస్తున్నారు. పొద్దంతా పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వెళ్లే క్రమంలో చీకటి పడితే చాలు ఎంతో వెళ్లాల్సి వస్తుందని కాలనీవాసులు అంటున్నారు. గ్రామంలోని దావఖాన బజార్ నుండి పోచంపల్లి గద్దవరకూ అర కిలోమీటర్ దూరం ఉంటుంది. డి ఈ లైన్మెన్ వచ్చి కూడా చూడడం జరిగింది అధికారులు 7 కరెంట్ ఫోల్లు పడతాయని కూడా తెలియజేశారు. ఇంకా ఎప్పుడు లైన్ వేస్తారు అనేది ఆశతో ఎదురుచూస్తున్నారు కాలనీవాసులు. ఈ మార్గాన గ్రామపంచాయతీ సిబ్బంది రోజు ఉదయం 4 గంటల ప్రాంతంలో బయలుదేరి గ్రామపంచాయతీ రావాల్సి ఉంటుంది. అదేవిధంగా కస్తూర్బా స్కూలు ఉపాధ్యాయులు ఈ మార్గానే వెళ్లాల్సి ఉంటుంది. నైట్ డ్యూటీ కి వెళ్లే ఉపాధ్యాయులకు చాలా కష్టంగా ఉంటుంది. ఊరు మధ్యలో ఉన్న ఈ దారికి కరెంటు లైన్ లేదంటే విడ్డురం గా ఉంది.దయచేసి విద్యుత్ అధికారులు కలెక్టర్ చొరవ తీసుకొని కరెంట్ లేని వేయించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

# కాలనీ అంతర్గత రోడ్లకు మరమ్మత్తులు..

**మణుగూరు, అక్టోబర్ 18, డిడి 9 వార్త**

సింగరేణి ఏరియా పీవీ కాలనీ కార్మికులు నివాసం ఉండే కార్మిక వాడల్లో రెండో విడత అంతర్గత రోడ్ల మరమ్మత్తుల పనులను ప్రారంభించడం పట్ల ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో పనులను వేగవంతం చేయడం సంతోషకరమైన అంశం అని తెలిపారు. నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధన కోసం రేయింబవళ్ళు కష్టించి పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ ప్రత్యేక దృష్టి సారించి అంతర్గత రోడ్ల మరమ్మత్తుల పనుల కోసం సుమారు కోటి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి పనుల ప్రారంభంకు ఆదేశాలు ఇవ్వడం మొదటి విడతలో సుమారు 3 కిలో మీటర్ల మేరకు కాలనీ ఏరియా లో పనులు పూర్తి చేసి రెండో దశ లో మరో 4 కిలో మీటర్ల మేర పనులు ప్రారంభం చేస్తుండడం తో కార్మిక వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.






# 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం

- దుమ్ముగూడెంలో అఖిల పక్షం ర్యాలీ, బంద్ విజయవంతం

**దుమ్ముగూడెం, అక్టోబర్ 18 (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్తో ఈ రోజు దుమ్ముగూడెంలో బీసీ సంఘాలు, అఖిల పక్షం ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ, బంద్ విజయవంతంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీతారాంపురం నుండి తూరుబాక వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

**బీసీల న్యాయమైన హక్కు అమలు చేయాలి**

అఖిల పక్షం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ బంద్కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా బీసీ సంఘం ఐక్య వేదిక నాయకులు బత్తుల శోభన్ బాబు మాట్లాడుతూ, బీసీల న్యాయమైన హక్కు అయిన 42 శాతం రిజర్వేషన్ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం కావడానికి సహకరించిన లక్ష్మీనగరం గ్రామ పంచాయతీ లోని అన్ని రకాల వ్యాపారస్తులకు, ప్రజలకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో చప్పిడి రామచంద్ర రావు, రమేష్, రామ్ రెడ్డి, రవి, బొమ్మిడి దుర్గాప్రసాద్, ముత్యాలరావు, నరేష్, సతీష్, సంతోష్, కడియాల రమేష్, ఆయనబోయిన శ్రీను సహ సీతారాంపురంలోని బీసీ యువత సీపీఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నే సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొని బీసీల రిజర్వేషన్ల డిమాండ్కు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# విలేకరుల వినూత్న నిరసన

**భూపాలపల్లి అక్టోబర్ 18 (డిడి 9 వార్త )**

రిజర్వేషన్ల సాధన కోసం బీసీలు చేస్తున్న పోరాటంలో భాగంగా శనివారం నాడు బీసీ జేఏసీ ఇచ్చిన బంధు పిలుపు జిల్లాలో విజయవంతమైంది. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాలలో బంద్ శాంతియుతంగా సంపూర్ణంగా జరగగా పలు పార్టీల నాయకులు బందుకు మద్దతు ప్రకటించి పర్యవేక్షించారు. బంద్ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు విద్యాసంస్థలు వ్యాపార వాణిజ్య సంస్థలను నిర్వాహకులు స్వచ్ఛందంగా మూసివేసి బందుకు సహకరించారు. బంద్ సందర్భంగా జిల్లా కేంద్రంలో రిజర్వేషన్ల సాధన కోసం బీసీ విలేకరులు వినూత్న తరహాలో తమ నిరసనను తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మోకాళ్లపై కూర్చుని బీసీ రిజర్వేషన్లను సాధించేవరకు పోరాటాలు ఆగవని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల సుధాకర్,సంతోష్, సామల శ్రీనివాస్,నాని,లతోపాటు పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# గొత్తికోయ గూడాలను పరిశీలించిన ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం

- **గొత్తికోయ గూడెం వాసులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది.**

**తాడ్వాయి (అక్టోబర్ 18 డిడి9 వార్త ) :-**

తాడ్వాయి మండల కేంద్రంలోని మండల తోగు గొత్తికోయ గూడెం వాసుల నివాసాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి పరిశీలించిన ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రీ వర్యులు సీతక్క గారి చొరవతో కంటైనర్ పాఠశాలలు ఏర్పాటు చేశారు మీ పిల్లలను ప్రతీ రోజు స్కూల్స్ కి పంపియ్యాలని వారి తల్లి తండ్రులను కోరారు , వారి యొక్క స్థితి గతులను తెలుసుకొని వారికి ఇంకా ఏం అయితే అవసరం ఉంటుందో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. మీకు అన్ని విధాలుగా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి , కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , జిల్లా నాయకులు , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# పెద్ద సారు ఏం చెప్పినా చెయ్యాల్సిందే

- **మధ్యాహ్న భోజనం విద్యార్థులకా ? ఉపాధ్యాయులకా ?**
- **తిమ్మంపేట జడ్పి హై స్కూల్ లో బంద్ సమయంలో విద్యార్థులు లేకున్నా మధ్యాహ్నం భోజనం**
- **మెనులో లేకున్నా గుడ్లతో భోజనం వండించిన ప్రధానోపాధ్యాయుడు**

**మంగపేట అక్టోబర్ 18(డిడి9వార్త)**

మంగపేట మండలం తిమ్మంపేట జడ్పి హై స్కూల్ లో మధ్యాహ్న భోజనం విద్యార్థులకా ? ఉపాధ్యాయులకా ? అనే విషయం పలు అనుమానాలకు తావిస్తుంది. శనివారం మంగపేట మండలం తిమ్మంపేట జడ్పి హై స్కూల్ బిసి బంద్ నేపథ్యంలో పిల్లలను ఉదయం వివిధ సంఘాల నాయకులు ఉదయం 9:30కు వచ్చి బంద్ చేపించారు. దీనితో ఉదయం విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోయారు. ప్రధానోపాధ్యాయుడు మాత్రం పదిన్నర, 11 గంటల మధ్య సమయంలో మధ్యాహ్నం భోజనం వండించారు. మెనులో లేకున్నా కోడి గుడ్లతో భోజనం వండమని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు హుకుం జారిచే సారు. దీనితో వారు చేసేది ఏమి లేక పెద్ద సారు చెప్పారు మేము వంట చేసాం అని నిర్వాహకులు తెలిపారు. దీని విషయంలో ప్రధానోపాధ్యాయుడు బిక్షం ను వివరణ కోరగా పదవ తరగతి, హాస్టల్ విద్యార్థుల కోసం వండించామని చెప్పుకొచ్చారు. కానీ ఉదయం పది గంటల లోపు విద్యార్థులందరూ బయటకు వెళ్లిపోయారు. విద్యార్థులు లేనప్పుడు ఇక్కడ ఎవరి కోసం వండారు అనేది



స్థానికులు, పలువురు చర్చించుకొంటున్నారు. పిల్లలకు మెను ప్రకారం భోజనం పెట్టారు కానీ ఉపాధ్యాయులు మాత్రం కోడిగుడ్లతో భోజనం చేయటం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థులు లేనప్పుడు వంట వండటం వలన మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఖర్చు మిదపడుతుంది. ఇలా చేస్తున్న స్కూల్ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి అని పలువురు కోరుతున్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకొంటాం ములుగు విద్యాశాఖ అధికారి సిద్దార్థ్ రెడ్డి తిమ్మంపేట జడ్పి హై స్కూల్ లో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన సంఘటన పై విచారణ జరిపి చర్యలు తీసుకొంటాం అని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థ్ రెడ్డి తెలిపారు.








# భద్రాచలంలో గర్జించిన బీసీలు

- **42 శాతం రిజర్వేషన్ కోసం అఖిలపక్షం పోరు**
- **నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు, మూతపడిన దుకాణాలు, పాఠశాలలు**
- **బందుకు మద్దతు తెలిపిన శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, అక్టోబరు 18 డిడి9 వార్త**

రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు, అఖిలపక్షం పిలుపుతో శనివారం నిర్వహించిన 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన రాష్ట్ర బంద్' భద్రాచలంలో విజయవంతంగా కొనసాగింది. తెల్లవారుజామున నుంచే పట్టణంలో ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే సీపీఎం నాయకులు చొరవ తీసుకొని ఆర్టీసీ బస్సులను డిపోలకే పరిమితం చేయించారు. ఫలితంగా భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పట్టణంలో వ్యాపార సంస్థలు, దుకాణాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడటంతో బంద్ జనజీవనం స్తంభించింది. ఈ బంద్ సందర్భంగా ఆర్టీసీ బస్టాండు వద్ద అఖిలపక్షం నేతలు - బీఆర్ఎస్, సీపీఎం, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ, సీపీఐఎంఎల్ నాయకులు, బీసీ సాధన ఐక్యవేదిక, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనలు , నిరసనలు నిర్వహించారు. రాస్తారోకోలు, నినాదాలతో భద్రాచలం ప్రధాన రహదారులు మార్మోగాయి. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, "బీసీలకు న్యాయమైన వాటా ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. జనాభా ప్రమాణాలతో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే మా డిమాండ్ న్యాయమైనదే అని అన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం , బీసీ ల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మద్దతు" ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను రాజకీయంగా కాకుండా సామాజిక సమానత్వ దృష్టితో తక్షణం పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాసరావు, పరిమి శ్రీనివాసరావు, బి.వి.



రమణారెడ్డి, హరిచంద్ర నాయక్, బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, ఆకోజు సునీల్‌కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, అలాగే సీపీఎం నుంచి ఏజే రమేష్, గడ్డం స్వామి, సీపీఐఎంఎల్ నుంచి కెచ్చెల రంగారెడ్డి, తమ్మళ్ల వెంకటేశ్వరరావు, కెచ్చెల కల్పన, బీసీ సంఘాల ప్రతినిధులు బొలిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు. బీసీ సంఘాల పిలుపుతో భద్రాచలంలో జరిగిన ఈ బంద్ సంపూర్ణ విజయవంతమైందని అఖిలపక్షం నాయకులు తెలిపారు.

# బీసీలకు.. యావత్తు పార్టీల మద్దతు..

- బీసీ లకు మద్దతు గా సిపిఎం న్యూ డెమోక్రసీ బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో చర్ల మండలలో సంపూర్ణ బంద్
- బీసీ ల న్యాయమైన డిమాండ్ లను బీజేపీ పరిష్కారం చేయాలి
- బందుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన వ్యాపారస్తులు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు


చర్ల, అక్టోబర్ 18 (డిడి 9 వార్త)

బీసీ వర్గాలలో భారతదేశ వ్యాప్తంగా ఉన్న అన్ని అణగారిన కులాలు 62 % అత్యధిక జనాభా కలిగి ఉన్నారు కాబట్టి బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బంద్ లో భాగంగా చర్ల మండలంలో (న్యూడెమోక్రసీ, సిపిఎం, బిఆర్ఎస్ ) పార్టీల ఆధ్వర్యంలో చర్ల లోని వ్యాపార స్థులు కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించి సంపూర్ణ మద్దతు ను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్, బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు దొడ్డి తాతారావులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కలిపించాల్సిన బాధ్యత మరిచిపోయి ఇవ్వాల అన్ని పార్టీలతో కలిసి పోయి దొంగ వైఖరిని అనుసరిస్తున్నారని తక్షణమే కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని వీడి పార్లమెంటు చట్ట సభల్లో విద్య, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని లేదంటే బీసీ సంఘాల జెఎస్ సిల ను కలుపుకొని ప్రతిపక్ష పార్టీలు వామపక్ష పార్టీల పోరాటాలతో గద్దె దించుతామని పోరాటాల పురిటి గడ్డ చర్ల నుండి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బాలాజీ బందెల చంటి, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# బంద్ నేపథ్యంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లు

వాజేడు, అక్టోబర్ 18 (DD9 వార్త):

రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్ పిలుపునిచ్చిన నేపథ్యంలో వాజేడు పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రజా రవాణా, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మూసివేయబడటంతో వాజేడు మండలంలో బంద్‌కు విస్తృత స్పందన లభించింది. వాజేడు ఎస్.ఐ జె సతీష్ నేతృత్వంలో ముందస్తు చర్యలతో పరిస్థితిని పూర్తిగా అదుపులో ఉంచారు అనుమానిత వ్యక్తులను విచారించారు ఉదయం నుంచే ప్రధాన కూడళ్లు, బస్టాండ్లు, పోలీసులు మోహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్షుణ్ణంగా పర్యవేక్షించారు.

# భద్రాచలం ఐటీడీఏకు రాష్ట్రపతి నుంచి బెస్ట్ అవార్డు

- మారుమూల గ్రామాల అభివృద్ధికి 'ఆది కర్మయోగి' కార్యక్రమం
- 'ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ అభియాన్'లో గుర్తింపు

భద్రాచలం, అక్టోబర్ 18 డిడి9 వార్త

భద్రాచలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ మరో ప్రతిష్ఠాత్మక 'బెస్ట్ అవార్డు'ను సొంతం చేసుకుంది. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి తీసుకున్న వినూత్న చర్యలకు గుర్తింపుగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకుంది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 17న జరిగిన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, భద్రాచలం ఐటీడీఏ కార్యాలయానికి రాష్ట్రపతి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ విషయాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

**విజన్ 2030 లక్ష్యంగా 'ఆది కర్మయోగి' అభయాన్**

ఐటీడీఏ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలను 'విజన్ 2030' నాటికి అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి చేపట్టిన **'ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ అభియాన్ లో భాగంగా "ఆది కర్మయోగి అభియాన్" కార్యక్రమాన్ని అమలు చేయడంలో అధికారులు చూపిన విశేష ప్రతిభకు ఈ అవార్డు లభించింది.






పీఓ రాహుల్ తెలిపిన వివరాల ప్రకారం... ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ పరిధిలోని 19 మారుమూల మండలాలలోని 130 గ్రామాలలో 'ఆది కర్మయోగి అభియాన్' కార్యక్రమం ప్రారంభించబడింది. గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన విద్యాశాఖ, వైద్యశాఖ, రూరల్ డెవలప్‌మెంట్, అంగనవాడీ ఈ ఐదు శాఖలను సమన్వయం చేస్తూ ఈ పథకాన్ని అమలు చేశారు. ఐదు శాఖల అధికారులకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి, వారి ద్వారా జిల్లా మాస్టర్ శిక్షకులకు, అనంతరం మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులకు శిక్షణ అందించారు.

**రూ. 1,341 కోట్ల ప్రతిపాదనలు**

విజన్ 2030 నాటికి 130 గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించడానికి అన్ని శాఖల సమన్వయాన్ని పీఓ పర్యవేక్షించారు. గ్రామాలలో 'సాతి సహాయోగుల'ను నియమించి, వారి ద్వారా గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలు, కావలసిన మౌలిక వసతులకు సంబంధించి 65 అంశాలలో మొత్తం రూ. 1,341 కోట్ల ప్రతిపాదనలను తయారు చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ 130 గిరిజన గ్రామాల్లో 'ఆదిసేవా కేంద్రాలు' ప్రారంభించి, ఇంటింటికి తిరిగి సమస్యల పూర్తి సమాచారాన్ని సేకరించారు. ఐటీడీఏ తరపున సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబుతో పాటు ఇతర ప్రత్యేక అధికారులు నోడల్ ఆఫీసర్లుగా, ఎంపీడీవోలు, గ్రామ సెక్రటరీలు, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో గిరిజన సంక్షేమ సాధికారత, సమ్మేళిత అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో విశేష అంకితభావం, నిబద్ధత ప్రదర్శించారు. 'ఆది కర్మయోగి అభియాన్' పథకం అమలు కోసం అత్యుత్తమ పనితీరు, ఆదర్శప్రాయమైన సహకారాన్ని ఉత్తమంగా ప్రదర్శించినందుకు భద్రాచలం ఐటీడీఏను గుర్తించి ఈ అత్యుత్తమ పనితీరు అవార్డును ప్రకటించడం జరిగిందని పీఓ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించి సకాలంలో ప్రతిపాదనలు పంపినందునే ఈ అవార్డు లభించిందని, ఇది జిల్లాకు, ఐటీడీఏకు గర్వకారణమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 'ఆది కర్మయోగి అభియాన్' కార్యక్రమంలో ప్రతిభ చూపిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు.



# తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, అక్టోబర్ 18 (డిడి9 వార్త):

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. ఈనెల 25 నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ జాగృతి జనంబాట యాత్రకు ముందుగా స్వామి దీవెనలు పొందేందుకు కవిత బయల్దేరనున్నారు.

శనివారం రాత్రి ఆమె భర్త అనిల్ తో పాటు, జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి కలిసి శంషాబాద్ విమానాశ్రయం నుంచి తిరుపతి ప్రయాణం చేయనున్నారు. ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం, హాథీరాం బావాజీ మఠాన్ని సందర్శించి బర్సీ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

అలాగే ఈనెల 21న యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జాగృతి జనంబాట యాత్రకు ముందు ఆధ్యాత్మిక పర్యటనగా ఈ దర్శనాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## 42%బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి

- **కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి- అనంతనేని సురేష్**

**అశ్వాపురం అక్టోబర్ 18 డిడి9 వార్త**

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు అశ్వాపురం మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), కాంగ్రెస్, టీజేసీ, ఇతర బీసీ సంఘాల ఆధ్వర్యంలో గురువారం (లేదా ఆనాటి రోజు) బీసీ బంద్ విజయవంతమైంది. బంద్ అనంతరం అశ్వాపురం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఐ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించి అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. "బీజేపీ ఎంపీలు వెంటనే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి ఆమోదించాలి," అని అనంతనేని సురేష్ డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఇటీవల హైకోర్టు స్టే విధించడాన్ని ఆయన ప్రస్తావించారు. దీని కారణంగానే రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. బీసీ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, టీజేసీ, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంతర్గాం మండలంలో పోషణ అభియాన్

- **"పోషణ మాసం" కార్యక్రమం**

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మరియు సతీమణి మనాలి ఠాకూర్ ఈ రోజు అంతర్గాం మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన "పోషణ అభియాన్ - పోషణ మాసం" కార్యక్రమంలో పాల్గొన్నారు. "సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మహిళల కోసం శ్రీమంతం, పిల్లల కోసం అక్షరభ్యాసం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... "సమాజ అభివృద్ధికి ఆరోగ్యం, విద్య మరియు పోషణ ప్రధాన ఆధారాలు. మహిళలు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే సమాజం బలంగా ఎదుగుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో, సిపిడిఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










## బంద్ సంపూర్ణం



- **స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలు, పార్టీలు**
- **విద్యాసంస్థలు, కార్యాలయాలు మూసివేత**

**వాజేడు, అక్టోబర్ 18 (DD9 వార్త):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన బీసీ డే బంద్ వాజేడు మండలంలో సంపూర్ణంగా విజయం సాధించింది.

బీసీ ఉద్యమ పిలుపుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు విశేష స్పందన తెలిపారు. వాజేడు మండలంలోని గొల్లగూడెం, జగన్నాధపురం, మండల కేంద్రంలో బీసీ నాయకులు, కార్యకర్తలు బైఠాయించి నినాదాలు చేశారు.

"మాకు న్యాయం చేయాలి - 42% రిజర్వేషన్ ఇవ్వాలి!" అంటూ బీసీ నాయకులు గళమెత్తారు. ఈ ఉద్యమం సామాజిక న్యాయం కోసం జరిగే న్యాయపోరాటమని, ఇది ఏ రాజకీయానికి చెందినది కాదని వారు స్పష్టం చేశారు.

బంద్ నేపథ్యంలో వాజేడు మండలంలో దుకాణాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసివేయబడ్డాయి. ప్రజలంతా బీసీల న్యాయపోరాటానికి ఐక్యంగా మద్దతు తెలపడం గమనార్హం.

ఈ నిరసన కార్యక్రమంలో గగ్గూరి రమణయ్య, బొల్లె ఆదినారాయణ, సూర్యం సూరిబాబు, నరసింహులు, శ్రీధర్, మహేష్, విజయ్‌కుమార్, పెనుమల్ రామకృష్ణారెడ్డి, బత్తుల శ్రీనివాసరావు,నాగార్జున గారు, తాడూర్ కిషోర్, సంపత్ కుమార్, సాంబమూర్తి, అల్లి రాంబాబు, అల్లి నాగేశ్వరరావు, డినార్జన్, అనిల్ ,సాంబశివరావు, సర్వీస్ రావు, దుర్గారావు, నరసింహారావు, సంతోష్, ఆదినారాయణ, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకులు కూడా ఈ బంద్‌లో చురుకైన పాత్ర పోషించారు. మనేటి దుర్గా లక్ష్మి, కొప్పుల నాగమణి, మెట్టిపల్లి రజిత, బొల్లె సుజాత తదితర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ ఉద్యమానికి మద్దతు తెలిపారు.



## విద్యా సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉప కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ

- **సదుపాయాల మెరుగుదలకు తక్షణ చర్యలు; విద్యార్థుల వినతులకు సత్వర పరిష్కారం**

**భద్రాచలం అక్టోబర్ 18 డిడి9 వార్త**

భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ విద్యా రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో డివిజన్‌లోని పలు విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గత కొన్ని వారాలుగా ఈ పర్యటనలు కొనసాగిస్తున్నారు. ఈ పర్యటనలలో భాగంగా భద్రాచలం కేంద్రంలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, గిరిజన సంక్షేమ రేసిడెన్షియల్ స్కూల్ (బాలురు), కేజీబీవీ భద్రాచలం, డిగ్రీ కాలేజీ (భద్రాచలం), ఎస్సీ & బీసీ బాలుర వసతిగృహం (భద్రాచలం), జెడ్‌పిహెచ్‌ఎస్ (బాలికలు) భద్రాచలంతో పాటు కేజీబీవీ బూర్గంపాడు, ఏహెచ్ఎస్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలురు) - గోంధిగూడెం (అశ్వాపురం మండలం) మరియు ఏహెచ్ఎస్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు) - ఎల్ సి రెడ్డి పల్లి (పినపాక మండలం) వంటి సంస్థలను పరిశీలించారు. ప్రతి విద్యా సంస్థలో ఉప కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, వంటశాల, వసతి గృహాలు, త్రాగునీటి సదుపాయాలు మరియు మరుగుదొడ్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

**- సమస్యలకు తక్షణ పరిష్కారం**

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సందర్శనలో, ఐఐటీజేఈఈ మరియు నీట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు అదనపు రిఫరెన్స్ పుస్తకాలు మరియు అధ్యయన సామగ్రిని అభ్యర్థించారు. డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ వెంటనే స్పందించి వారికి అవసరమైన వనరులను అందజేశారు .అదేవిధంగా, గిరిజన సంక్షేమ రేసిడెన్షియల్ స్కూల్ (బాలికలు), భద్రాచలం మరియు జెడ్‌పిహెచ్‌ఎస్ (బాలికలు), భద్రాచలం పాఠశాలల్లో విద్యార్థినిల కోరిక మేరకు ఫ్యాన్లు మరియు ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేయాలనే అభ్యర్థనలను కూడా తక్షణమే పరిష్కరించారు, తద్వారా విద్యార్థులకు అనుకూలమైన పాఠశాల వాతావరణం కల్పించారు.

విద్యార్థుల విద్యా ప్రగతికి అనుకూలమైన వాతావరణం సృష్టించడం, అవసరమైన అకడమిక్ వనరులు అందించడం ద్వారా విద్యా నాణ్యతను పెంపొందించేందుకు డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని ఉప కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# కబ్జాలను అరికట్టండి!!

- కబ్జాదారుల భరతం పట్టండి
- పద్మావతి కాలనీవాసుల డిమాండ్
- సంబంధిత అంశంపై మున్సిపల్ కమిషనరుకు ఫిర్యాదు

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**



కబ్జాలను అరికట్టండి, కబ్జాదారుల భరతం పట్టండి అని రామగుండం నగర పాలక సంస్థ ( పాత) 25వ (కొత్త) 48వ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీవాసులు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. పద్మావతి కాలనీలోని సర్వే నెంబర్ 102 లోని అంతర్గత రోడ్డు స్థలాన్ని కబ్జా చేస్తున్న వ్యక్తిపై రామగుండం నగరపాలక సంస్థ పూర్తి అదనపు బాధ్యతలు కమిషనర్ అరుణశ్రీ కి శనివారం ఫిర్యాదు పత్రాన్ని కాలనీవాసులు అందజేశారు. గతంలో ఎన్నోసార్లు కబ్జా చేయడానికి ప్రయత్నించిన సదరు వ్యక్తిపై ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, కొద్దిరోజులు అంశం సద్దుమణిగినప్పటికీ మళ్లీ మరియాల శరత్ కుమార్ అనే వ్యక్తి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఫిర్యాదు పత్రంలో పద్మావతి కాలనీ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నడిపల్లి మురళీధర్ రావు, ప్రధాన కార్యదర్శి పిట్ట లక్ష్మీ నరసయ్య, సభ్యులు కాసా సత్యనారాయణ, నాగండ్ల రవికుమార్, పేరటీ రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, కిరణ్, అంబటి సతీష్ పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన కమిషనర్ అంశంపై దర్యాప్తు జరిపి కాలనీవాసులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

# తెలంగాణ అభివృద్ధి పథకాల్లో అడ్డంకులు సృష్టించకూడదని మంత్రి హెచ్చరిక

- పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ముందంజ: మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 'దండుపాళ్యం' పాలన ఎవరిదో ప్రతి ఒక్కరికి తెలుసని, ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు బాగా తెలిసిన విషయమని అన్నారు. అదేవిధంగా, అధికారంలో లేని అసహనం, నిరాశలో ప్రతిపక్షాలు కేబినేట్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన శనివారం తీవ్రంగా ఖండించారు. మంత్రుల మధ్య కుమ్ములాటలు, వర్గాలుగా విభజించి గొడవలు పెడుతున్నారని, గత పాలనా వైఫల్యాలను దాచేందుకు కట్టుకథలు సృష్టిస్తూనే ప్రజలను తప్పుదారికి తీసుకువస్తున్నారని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేబినేట్ సమష్టిగా రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తోంది. ప్రతి మంత్రి వ్యక్తిగత అజెండా లేకుండా, తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలే ప్రధాన అజెండా. గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు చేరాయి. మంత్రులు వ్యక్తిగత పంచాయతీలలో అడ్డుకట్ట వేస్తే, ఎలీ లిల్లీ వంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు ఎలా వస్తాయో చర్చించారు. మంత్రులు మాటల ప్రభుత్వం కాదు, చేతల్లో చేసి చూపించే ప్రజా ప్రభుత్వం అని గుర్తుచేసారు. అంతర్గత కుట్రలతో మంత్రులపై బురద చల్లడం, రాజకీయ అవకతవకలతో మైండ్ గేమ్ ఆడడం ప్రజల చేతిలో విఫలమవుతుందని హెచ్చరించారు. పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ముందంజ 6 నెలల్లో రాష్ట్రానికి రూ.12,864 కోట్ల ఎఫ్డిఐ వచ్చి, 2023-24తో పోలిస్తే 33% పెరుగుదల. హైదరాబాద్, దేశంలో టాప్3 అర్బన్ ఎఫ్డిఐ కేంద్రాల్లో ఒకటిగా నిలిచింది. పరిశ్రమల జీవీఏ 2023-24లో రూ.2.46 లక్షల కోట్లు నుండి 2024-25లో రూ.2.77 లక్షల కోట్లు పెరిగి 12.6% వృద్ధి. వృద్ధి రేటు 8.68%గా నమోదై, జాతీయ సగటు 6.2% కంటే ఎక్కువ. శ్రీధర్ బాబు ప్రతిపక్షాలకు సూచించారు, వాస్తవాలు తెలుసుకొని, రాజకీయాలతో మానవై, రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి, లేదంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



# బీసీల హక్కుల కోసం బీసీ జేఏసీ బంద్‌కు రాష్ట్రవ్యాప్త స్పందన!

- బీసీ జేఏసీ పిలుపుకు అపురూప స్పందన!
- బీసీ రాజ్యాధికార సాధనకై పోరాటం కొనసాగుతుందని పిలుపు

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యాధికార సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమానికి రామగుండం మండలం బీసీ నాయకులు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు పొలవేని నరేష్ (ఆర్‌డిఎం మండల అధ్యక్షులు), గరువందుల శ్రీకాంత్ గౌడ్ (ఆర్‌డిఎం ఉపాధ్యక్షులు) మాట్లాడుతూ... బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి, వారికి తగిన రాజకీయాధికారాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక స్థితి మెరుగుపడాలంటే ఈ డిమాండ్లు తక్షణమే నెరవేర్చాలి" అని తెలిపారు. బీసీల హక్కుల సాధనకై పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎనగంధుల మల్లేష్, నందగిరి సురేష్, నారెడ్ల కుమార్, బంగారి శ్రీనివాస్, యువకులు కూసం చరణ్, రెహాన్, సనీత్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్టు న్యాయమూర్తికి వినతి

**భద్రాచలం, అక్టోబర్ 18 డిడి 9 వార్త**

భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు లేదా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావుకు భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశ్యారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం భద్రాచలం లేదా కొత్తగూడెంలో ఏర్పాటు చేస్తే కేసుల పరిష్కారంకు అవకాశం ఎక్కువగా ఉంటుందని, గిరిజన ప్రాంతం కావడంతో ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, పసుపులేటి రాంబాబు, బి. రామకృష్ణ, వి. సురేష్ పాల్గొన్నారు.

# వెంనూర్ గ్రామాన్ని సందర్శించిన శ్రీమతి మనాలి ఠాకూర్

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, వారి సతీమణి మనాలి ఠాకూర్ ఈ రోజు పాలకుర్తి మండలం వెంనూర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో స్థానిక ప్రజలతో మమేకమై, వారి సమస్యలు, అభిప్రాయాలు, అవసరాలను తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి, మహిళా సాధికారత, యువత ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం వంటి అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ గారు మాట్లాడుతూ... "ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా చేయడం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య ధ్యేయం. ఏదైనా పథకం ద్వారా లబ్ధి పొందని అర్హులు ఉంటే, వారిని మా దృష్టికి తీసుకురావాలి. ఎమ్మెల్యే వ్యక్తిగతంగా ప్రతి సమస్యపై స్పందించి తక్షణమే పరిష్కారం చూపుతారు" అని పేర్కొన్నారు. అలాగే, వెంనూర్ గ్రామంలోని మాజీ సర్పంచ్ పూజా సత్తయ్య కాలి బాధలను తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పరామర్శ చేశారు. గ్రామ ప్రజలు మనాలి ఠాకూర్ ని ఆత్మీయంగా స్వాగతించి, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, యువత, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఐబి కాలనీలో ని శ్రీ విగ్నేశ్వర భక్తాంజనేయ స్వామి దేవాలయం పునరుద్ధరణ

- మొదటి పూజా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి మనాలి ఠాకూర్

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ఈ రోజు పవర్ హౌస్ కాలనీలోని శ్రీ విగ్నేశ్వర భక్తాంజనేయ స్వామి వారి దేవాలయం పునరుద్ధరణ అనంతరం నిర్వహించిన మొదటి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజ అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో కూడా శ్రీమతి మనాలి ఠాకూర్ భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "దేవాలయ పునరుద్ధరణతో ఆ ప్రాంతానికి ఆధ్యాత్మిక శాంతి, సౌభాగ్యం కలుగుతుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరి జీవితంలో సానుకూల మార్పులు తీసుకువస్తాయి" అని పేర్కొన్నారు. స్థానిక భక్తులు, మహిళలు, యువతులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ధార్మిక ఉత్సాహాన్ని చూపారు.





## పొగుల వంశి కృష్ణకు సిఐఎల్ ఇంటర్‌కంపెనీ పవర్‌లిఫ్టింగ్‌లో సిల్వర్ మెడల్

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**

ఆర్జీ 1ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పొగుల వంశి కృష్ణ, అక్టోబర్ 14 నుండి 16, 2025 వరకు నాగ్‌పూర్‌లోని వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (డబ్ల్యూ సి ఎల్)లో జరిగిన సిఐఎల్ ఇంటర్‌కంపెనీ స్థాయి బాడీబిల్డింగ్, వెయిట్‌లిఫ్టింగ్ మరియు పవర్‌లిఫ్టింగ్ పోటీలలో 93 కేజీ పవర్‌లిఫ్టింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి గర్వకారణంగా నిలిచారు. ఈ సిఐఎల్ పోటీలో ఇది వంశి కృష్ణయొక్క మొదటి ప్రాతినిధ్యం. ఆయన నిరంతర శ్రద్ధ, శక్తి, కఠిన సాధన ఫలితంగా ఈ ప్రతిష్టాత్మక విజయాన్ని సాధించారు. వంశి కృష్ణ మాట్లాడుతూ... “చిన్నప్పటినుంచి మా నాన్నగారు నన్ను ఎంతో ప్రోత్సహించేవారు. ఆయన ఎప్పటికీ నా కోచ్‌లా ఉండి, ప్రతి విజయంలో నా వెనుక ఉండి నన్ను ముందుకు నడిపించారు” అని తెలిపారు.



## బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించాలంటూ సీపీఐ నిరసన

- **కేంద్రం బీసీలపై ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోంది – కనకరాజు**

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ సీపీఐ శ్రేణులు శనివారం ఖని చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునకు సంఘీభావంగా సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో నగరంలో బంద్ చేపట్టి నిరసన తెలిపారు. భాస్కర్‌రావు భవన్ నుంచి లక్ష్మీనగర్ వరకు ర్యాలీ నిర్వహించి, దుకాణాలను బంద్ చేయించారు. సీపీఐ నగర కార్యదర్శి కనకరాజు మాట్లాడుతూ, “బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపినా ఇప్పటికీ కేంద్రం ఆమోదం తెలపకపోవడం బీసీల పట్ల తీవ్ర అన్యాయం” అని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లుపై ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు. “రాష్ట్ర బీజేపీ నేతలు, కేంద్ర మంత్రులు కూడా బీసీలకు మద్దతుగా స్వరం వినిపించకపోవడం దురదృష్టకరం. బీసీ బిల్లు ఆమోదించే వరకు సీపీఐ బీసీలతో కలిసి పోరాటం కొనసాగిస్తుంది” అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, మాటేటి శంకర్, తొడుపునూరి రమేష్‌కుమార్, ఆసాల రమ, తిరుమల, ఆసాల నవీన్, జగన్, గంగారపు చెంద్రయ్య, సిరిసిల్ల మల్లేష్, ఎర్రల రాజయ్య, ఎం.డి. రాజ్‌మహ్మద్, గుంపుల కుమారస్వామి పాల్గొన్నారు.

## బాణాసంచా షాప్ నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే షాపులు సీజ్

## భద్రాచలం ఫైర్ ఆఫీసర్ జీ. శ్రీనివాస్ హెచ్చరిక

- **దీపావళి వేళ కఠిన నిబంధనలు**
- **అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే సంప్రదించండి -- 8712 699 292**
- **భద్రాచలం ప్రాంతంలో 15 బాణాసంచా షాపులకు అనుమతి.**





**భద్రాచలం, అక్టోబర్ 18 (డిడి 9 వార్త )**

దీపావళి పండుగ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణలో భాగంగా భద్రాచలం ఫైర్ ఆఫీసర్ జీ. శ్రీనివాస్ గారు బాణాసంచా దుకాణాల యజమానులకు, ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారు.

ముఖ్యంగా భద్రాచలం, బూర్గంపాడు, చర్ల ప్రాంతాలలో మొత్తం 15 బాణాసంచా షాపులకు అనుమతులు మంజూరు చేసినట్లు, వాటిలో భద్రాచలంలో 8, సారపాకలో 1, బూర్గంపాడులో 2, చర్లలో 4 షాపులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

**నిబంధనలు పాటించని షాపులు సీజ్**

ప్రభుత్వ మరియు ఫైర్ నిబంధనలకు లోబడి మాత్రమే క్రాకర్స్, టపాసులు అమ్మకాలు చేపట్టాలని ఆయన వ్యాపారులను ఆదేశించారు. "అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుని షాపును సీజ్ చేయడం జరుగుతుంది," అని శ్రీనివాస్ హెచ్చరించారు. అంతేకాకుండా, ఫ్యాన్సీ షాపులలో, కిరాణా షాపులలో క్రాకర్స్ అమ్మినా కూడా సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

**వ్యాపారులకు తప్పనిసరి సూచనలు**

బాణాసంచా షాపుల యజమానులు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలను ఫైర్ ఆఫీసర్ జీ. శ్రీనివాస్ వివరిస్తూ... ప్రతి షాపు కూడా తప్పనిసరిగా ఓపెన్ ప్లేస్‌లో ఉండాలి. షాప్‌కి షాప్‌కి మధ్య మూడు మీటర్ల దూరం కచ్చితంగా పాటించాలి. నాణ్యమైన క్రాకర్స్ మాత్రమే అమ్మాలి. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తక్షణమే మంటలు ఆర్పేందుకు వీలుగా ఫైర్ బ్యారియర్స్, ఇసుక బ్యాగులను షాపుకు దగ్గర్లో సిద్ధంగా ఉంచుకోవాలి. బాణాసంచా షాపులను చెక్కతో, క్లాత్‌తో కాకుండా ఏర్పాటు చేయాలి. షాపులో 18 సంవత్సరాలు పైబడిన వర్కర్స్ మాత్రమే ఉండాలి. బాణాసంచా షాపుల వద్ద నో స్మోకింగ్ బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. షాపులు ఏర్పాటు చేసిన ప్రదేశాలలో ఎటువంటి టపాసులను కాల్చకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కొనుగోలు చేయడానికి వచ్చిన వారి వాహనాలను షాపులకు దూరంగా పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి.

**దీపావళి రోజున ప్రత్యేక నిఘా**

ముందస్తు చర్యలలో భాగంగా దీపావళి రోజున బాణాసంచా షాపుల వద్ద తమ ఫైర్ సిబ్బందిని ప్రత్యేక నిఘాతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేస్తామని ఫైర్ ఆఫీసర్ తెలిపారు. అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే తమ అత్యవసర నంబర్ 8712 699 292 కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు.

**ప్రజలకు సూచనలు – ప్రజల భద్రతే ముఖ్యం**

దీపావళి సందర్భంగా ప్రజలు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీనివాస్ గారు కోరారు. ముఖ్యంగా పిల్లలు క్రాకర్స్ కాల్చేటప్పుడు కాటన్ దుస్తులను ధరించాలి. అలాగే పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు, తల్లిదండ్రుల సమక్షంలో ఉండటం సురక్షితం అని అన్నారు. ప్రజలు నాసిరకం క్రాకర్స్, టపాసులు కొనుగోలు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ కోరారు. క్రాకర్స్ కాల్చేటప్పుడు సమీపంలో పెట్రోల్ బంక్స్, కిరాణా షాపులు, గోడౌన్స్ ఉన్న ప్రదేశంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ట్రాఫిక్ రద్దీ ప్రదేశాలలో క్రాకర్స్‌ను కాల్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దు. ముఖ్యంగా యువత రీల్స్ కోసం క్రాకర్స్‌తో ప్రాణాలకు ప్రమాదం కలిగే ప్రయోగాలు చేయవద్దు, అలాగే చుట్టుపక్కల వారిని ఇబ్బంది పెట్టవద్దు. "ప్రజలందరూ కూడా ప్రశాంత వాతావరణంలో సురక్షితంగా, సంతోషకరమైన దీపావళి జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాము," అని ఫైర్ ఆఫీసర్ జీ. శ్రీనివాస్ తెలిపారు.

## బీసీలకు 42%రిజర్వేషన్ల సాధనకై గోదావరిఖనిలో బ్యాంకుల బంద్!

- **బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలంటూ ఏఐటీయూసీ హెచ్చరిక**

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌తో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం నగరంలో బంద్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపునకు సంఘీభావంగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో బ్యాంకులు, వ్యాపార సంస్థలు మూసివేయబడ్డాయి. వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నగర ఏఐటీయూసీ అధ్యక్షులు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ మాట్లాడుతూ..., “బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్-9ను కోర్టులు కొట్టివేయడం దురదృష్టకరం. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి పెద్ద దెబ్బ” అని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. బీసీల హక్కుల సాధనలో ఇది ఆరంభం మాత్రమేనని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. బంద్ విజయవంతం కావడంలో సహకరించిన బ్యాంకు సిబ్బంది, వ్యాపారులు, ప్రజలకు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్ లుతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు, కార్మికులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## బీసీ బంద్ విజయవంతం – కాంగ్రెస్ వైఖరిపై విమర్శలు

**పెద్దపల్లి, అక్టోబర్ 18 (డీడీ9 వార్త):**

రాష్ట్ర వ్యాప్త బీసీ ల బంద్ పిలుపుకు స్పందనగా 8వ కాలనీలో విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు మూసివేయబడ్డాయి. బీజేపీ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బంద్ సందర్భంగా నాయకులు ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రకటించి ప్రజలను మోసం చేస్తున్నారని, అదే కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసులు వేసి రిజర్వేషన్ల అమలును అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టబద్ధత లేకుండానే రిజర్వేషన్లు ప్రకటించి స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్లు విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, బీసీలకు న్యాయం జరిగేంత వరకు తమ మద్దతు కొనసాగుతుందని నాయకులు హామీ ఇచ్చారు. బీసీ బంద్ విజయవంతం కావడంలో సహకరించిన విద్యా సంస్థల యాజమాన్యాలకు, వ్యాపార సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మరియు నాయకులు ఆకుల శశికుమార్, మేడి సదానందం, మూకిరి రాజు, బుర్ర ముత్యాలు, ముక్కెర మొగిలి, గుడెల్లి రాంచందర్, కటకం సతీష్, ఆకుల కుమార్ గౌడ్, కుమార్ నాయక్, అనిల్ కుమార్, దాసరి బాలరాజు, మండ సాయి ప్రణీత్, అఖిల్ గౌడ్, అంకం కుమార్, ఒరుగంటి శంకర్, చొప్పరి లక్ష్మన్, తమ్మనవేన కుమార్, నిమ్మల రవికుమార్, చెన్నూరి మధు లు పాల్గొన్నారు.